# <u>పత్రికా ప్రకటన</u>

తేది.22-08-2017.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు కౌన్సిలింగ్

మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులవడమే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహన ఛోదకులు మరియు ప్రజల ప్రాణాలు పోయేందుకు కూడా కారకులవుతున్నారు. తమ అజాగ్రత్త వలన వేరొకరి ప్రాణానికి హాని జరుగుతుందనే అలోచనా కూడా లేకుండా నిర్భీతిగా రోడ్లపై తమ ఇష్టానుసారం వాహనాలు నడుపుతు ప్రమాదాలకు కారణమవుతున్నారు. మానవ తప్పిదాల వలన ప్రపంచంలో ఎదో ఒక ప్రాంతంలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు.

పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అదుపు చేసేందుకు సురక్షిత ప్రయాణం, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వారిని న్యాయ స్థానం ద్వారా శిక్షించడం జరుగుతోంది.

ఒన్ ట్రాఫిక్ పరిధిలో **"డ్రంకన్ డ్రైవ్"** నిర్వహించగా ఈ **"డ్రంకన్ డ్రైవ్"** తనిఖీలలో భాగంగా ఒన్ ట్రాఫిక్ పరిధిలో మొత్తం 83 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది.

మద్యం సేవించి పట్టుబడిన వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలోనే ది.22.8.17న బందర్‌రోడ్డు నందు వ్యాస్ కాంప్లెక్స్‌లో ట్రాఫిక్ అదనపు డిసిపి శ్రీ టి.నాగరాజు గారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపడం వలన ప్రమాదాలు సంభవించి వారికి వారు హాని చేసుకోవడమే కాకుండా, ఇతర వాహన చోదకులకు మరియు ప్రజలకు హాని కలుగుతుందని, రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతే ఆసరాగా ఉంటారని కోరుకునే ఆ కుటుంభ సభ్యులు పడే భాదను ఒక క్షణం ఆలోచించాలని అవగాహన కలిగించి, వీటిని దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, దీనిని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించరించడం జరిగింది. అలాగే పట్టుబడ్డ వ్యక్తులకు వారి కుటుంబ సభ్యులు మద్యం వలన కలిగే దుష్పరిణామాల గురించి తెలియజేశారు.

<u>**ప్రజలకు పోలీసు వారి విజప్తి:**</u>

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండు శిక్షలు విధించడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులలో శిక్ష పడినందున ప్రభుత్వ మరియు పేరున్న ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగులు వారి ఉద్యోగాన్ని కోల్పోవడం, ఉద్యోగస్తులు రెండు రోజులకు మించి జైలు శిక్షపడి అనుభవిస్తే వారు సస్పెండ్ చేయబడతారు.

కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిని ఒన్ ట్రాఫిక్ పరిధిలో మొత్తం 83 మందికి మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రముఖ న్యూరో సైకాల్‌జిస్ట్ డా॥ శ్రీ పామర్తి కృష్ణ దాసు (యమ్‌బిబిఎస్ యమ్‌డి) గారిచే వీరందరికి మద్యం సేవించుట వలన మరియు సేవించి వాహనాలు కలుగు అనర్ధాలను గురించి ముక చిత్రాలను చూపుటద్వారా వీరందరికి అవగాహన కల్గించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరో సైకాల్‌జిస్ట్ డా॥ శ్రీ పామర్తి కృష్ణ దాసు (యమ్‌బిబిఎస్ యమ్‌డి) గారు, వీడు ప్రోజెక్ట్ డైరెక్టర్ శ్రీ వాసు గారు, ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ టి.మురళీకృష్ణ గారు, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --